ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# విదేశీ వైద్య విద్యపై పరిశీలన అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న మెడికో అబ్రాడ్ సిఇఒ విఆర్ రామ్

**ప్రజాశక్తి తిరుపతి(మంగళం)**

విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించే ప్రతి ఒక్క విద్యార్థి బారత ప్రభుత్వం విదేశీ వైద్యపై సవరించిన నిభందనలు తప్పనిసరిగా తెలుసుకోవాలని మెడికో అబ్రాడ్ కన్సల్టెంట్ సీఈఓ విఆర్ రామ్ అన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని మెడికల్ విశ్వవిద్యాలయాల్లో వైద్య విద్యను అభ్యసించటానికి వెళ్లే విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోసం మెడికో అబ్రాడ్ కన్సల్టెంట్ సంస్థ తిరుపతిలోని హోటల్ మినెర్వా గ్రాండ్‌లో బుధవారం అవగాహన కార్యాక్రమాన్ని ఏర్పాటు చేయనుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యు హెచ్‌ఓ)నిభందనల ప్రకారం ప్రతి వెయ్యి మందికి ఒక్క డాక్టర్ ఉండాలి. కానీ మన భారత దేశంలో 1700 మందికి ఒక డాక్టర్ ఉన్నారన్నారు. మెడికో అబ్రాడ్ కన్సల్టెంట్ సంస్థ 2003 నుండి ప్రపంచంలో వైద్య విద్యలో అత్యంత రక్షణ గలిగిన దేశాల్లో మాత్రమే భారత విద్యార్థులను పంపిస్తున్నామన్నారు. భారత ప్రభుత్వం విదేశాల్లో వైద్యవిద్య కోసం వెళ్లే వారు తప్పనిసరిగా నీట్ పరీక్షల్లో క్వాలిఫై అవ్వాలని నిబంధనలుఉంచిందన్నారు. 2018లో 61330 మెడికల్ సీట్లుకు గాను దేశవ్యాప్తంగా 13లక్షల 26 వేల మంది నీట్ పరిక్షలు రాశారని తెలిపారు. విదేశాల్లో వైద్యవిద్య అభ్యసించి తిరిగి స్వదేశంలో ప్రాక్టీస్ చేసుకోవాలంటే ఇబ్బందులు పడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. విదేశీ వైద్యవిద్య కోసం ప్రయత్నించే ప్రతి ఒక్కరు యాజమాన్యానికి గ్లోబల్ డిగ్రీ వాలిడిటి, భారత రాయభార సంస్థ ఇచ్చే సలహా పత్రాలు వంటి వాటిపై పరిశీలించుకొని సిద్దపడాలన్నారు.

బెలారుస్ మెడికల్ విశ్వవిద్యాలయం ప్రపంచంలోనే రక్షణ కలిగిన విశ్వవిద్యాలయం. 2003 నుండి మెడికో అబ్రాడ్ కన్సల్టెంట్ ఆ విశ్వవిద్యాలయం వారితో ఒప్పందం చేసుకొని నాణ్యమైన వైద్యవిద్య అందిస్తున్నామన్నారు. బుధవారం బెలారుస్ మెడికల్ విశ్వవిద్యాలయం వైస్ డీన్ డాక్టర్ ఇహార్ పాల్ట్‌సౌ అవగాహన కార్యాక్రమంలో పాల్గొంటారని మెడికో అబ్రాడ్ కన్సల్టెంట్ డైరక్టర్ లావణ్య తెలిపారు. కార్యాక్రమంలో మెడికో అబ్రాడ్ కన్సల్టెంట్ ఉపాదక్షురాలు ప్రియా, కిరణ్, హేమిద్రి, గోపి, నరేంద్ర పాల్గొన్నారు.

Page No:- 6, Date: 20/06/2018, Wednesday, Chittoor Edition